కథ

ఫైళ్ళన్నీ ముందేసుకుని మార్కెటింగ్ రిపోర్ట్ చేయటంలో బిజీగా ఉంది పావని. ఆమె ముందు ఎవరూ కూర్చుని లేకపోవడం, రాజీవ్ చాలా దూరంగా నుండే గమనించి, నడకలో వేగం పెంచి ఆమె దగ్గరకు వచ్చాడు.

గొంతు సవరించుకున్నాడు. ఏంటన్నట్లు చూసింది పావని. 'అబ్బా! ఎంత పెద్ద కళ్ళో!' అనుకున్నాడు.

''మీ రిపోర్ట్ మొన్ననే ఇచ్చేశారుగా'' అంది పావని- అతడేమీ చెప్పకపోవటంతో.

రాజీవ్ అంతరాత్మ అప్పటికే తన్ని హెచ్చరిస్తోంది. ''తొందరగా నోరు విప్పి చెప్పు. ఇంకా ఆలస్యం చేస్తూ పోతే.. నువ్వు ఎంతగానో ఇష్టపడుతోన్న ఈ సౌందర్యరాశి, సౌజన్యమూర్తి మరొకరి పాలవుతుంది'' అని. కానీ పాపం- రాజీవ్‌కి గొంతు పెగలటం లేదు.

పలవలు అల్లి చెప్పడం వాడి హాబీ అయిపోయింది. ఐదేళ్ళనుండి అలాంటివెన్నో విని ఉండటం వల్ల లెక్కచేయకుండా నెట్టుకొస్తోంది. తను ఏడ్చిస్తే సానుభూతి దొరికేదేమో. కానీ ఆ గరళ కంఠుడిలా తనలోనే దుఃఖాన్ని దిగమింగి ఉండటంతో 'గర్విష్టి' బిరుదును తగిలించారు. కొందరు 'టచ్ మీ నాట్' అంటారు. అన్నీ విని నవ్వుకోడం తప్ప ఇంకేం చేయలేని

# తరలిరాద తనే వసంతం

అతనింకా నిలబడే ఉండటంతో మళ్ళీ తలెత్తి ''ఏంటి?'' అంది పావని.

''మీతోకొంచెం మాట్లాడాలి''

''మాట్లాడుతూనే ఉన్నారుగా''

''అహ అలా కాదు. పర్సనల్‌గా మాట్లాడాలి. అన్యథా భావించొద్దు. గార్డెన్‌కో నా గుడికో'' ఒకటోక్లాసు కుర్రాడు పాఠం అప్పచెప్తున్నట్లుగా చెబుతోన్న అతడ్ని చూస్తే నవ్వొచ్చింది పావనికి. దాన్ని దాచుకుంటూ 'గుళ్ళో, రేపు ఆరింటికల్లా ఉంటాను'' అంది పావని.

''థాంక్యూ.. థాంక్యూ వెరీమచ్..'' అంటూ వెళ్ళిపోయాడు రాజీవ్. వెడుతూన్న అతనివంకే రెండు నిముషాలపాటు చూస్తుండిపోయింది. ఏం మాట్లాడతాడు? అల్లరి చిల్లరి బాపతుకాదు. మర్యాదగా ఉంటాడు. సంవత్సరం నుండీ గమనిస్తూనే ఉంది- అతని కళ్ళతో తన పట్ల మెదిలే ఆరాధనని. ప్రేమిస్తున్నానంటాడా, పెళ్ళి చేసుకుంటానంటాడా.

ఆ భావం కలగానే ఒళ్ళు జల్లుమంది. గబుక్కున తల తిప్పింది. పక్క సీటులోని ఉత్తమ్ తన వంకే ఆసక్తిగా చూడటం గమనించి మనసులోనే విసుక్కుంది. వీడి పేరు ఉత్తమ్ కానీ వీడ్ని మించిన రోగ్ మరొకడు లేడు. తనతో ఎఫైర్ కావాలట కానీ పెళ్ళి వద్దట.

''ఇలాంటి ప్రపోజలే మీ చెల్లికి వస్తే ఎలా ఉంటుంది'' అంది తను. అంతే అప్పటినుండి తను శత్రువయిపోయింది. తనమీద చిలవలూ,

స్థితిలో ఉంది పావని.

''ఏంటి లంచ్‌కి టైమవుతున్నా అలాగే కూర్చున్నావ్'' అంటూ వచ్చింది పక్క సెక్షన్‌లోని రమణి.

రమణి పావని కన్నా వయసులో పెద్దది. పావని ఆమెని తన అక్కలా భావించి తన కష్టమూ, సుఖమూ చెప్పుకుంటుంది. రమణి మనస్తత్వం, ఆమె చెప్పే సలహాలు పావనికి నచ్చుతాయ్. అందుకే మెల్లగా 'రాజీవ్ ప్రపోజల్' గురించి చెప్పింది.

''అతడి గురించి నేనన్నీ వాకబు చేయిస్తాను. అతడ్ని వేస్ట్ చేయడానికి జాబ్ మానేస్తానని చెప్పు. ఇంతవరకూ దాచిందేమీలేదు, కట్నం ఇచ్చుకోలేను అని చెప్పేయ్. ముఖ్యంగా బాబు బాధ్యత గురించి చెప్పు. ఇవన్నీ వినగానే మామూలు వ్యక్తి అయితే తోక ముడుస్తాడు. అదే నిఖార్సయిన మనిషైతే ముందుకొస్తాడు'' అంది రమణి.

''మరి నిజంగానే జాబ్ మానెయ్యమంటేనో'' కంగారుగా అంది పావని.

''ఈరోజుల్లో జాబ్‌ని మానమనేది ఎవరు? కట్నం లేకున్నా జాబ్‌ని చూసేగా ముందుకొచ్చేది. అయినా నా అనుభవాన్నిబట్టి అయితే మొగుడు తెచ్చిన సంపాదన తింటూ ఆడది ఇంట్లో పని ఉండటం కన్నా సుఖం లేదు. నువ్వు చూస్తుంటావ్‌గా నీ డబ్బు, నా డబ్బు అంటూ మేం పడే గొడవలు. కానీ అతడి ఆర్థిక పరిస్థితి

ఎలా వుందో? ఇద్దరూ జాబ్ చేయాల్సిన పరిస్థితి వుంటే యథాప్రకారం జాబ్ కంటిన్యూ చెయ్. ఇంతవరకూ దాచింది బాబు పేరిట ఫిక్స్‌డ్ చేసెయ్. దాంతో వచ్చే వడ్డీ బాబు ఖర్చులకి పనికొస్తుంది- ఎవర్నీ దేవిరించనక్కర్లేకుండా'' అంది పావని.

పావనికి రమణి చెప్పింది నచ్చింది. ''సరేలే.. అతడు నాతో పెళ్ళికి ఒప్పుకొన్నప్పటి సంగతి కదా! ఇవన్నీ చెబితే ఎలాగూ ఒప్పుకోడు. నా నోటితో నేను కాదనే కన్నా తనకై తను పక్కకి తప్పుకొంటాడు'' అనుకొంది పావని. కానీ మనసులో ఏ మూలో రాజీవ్ తన ప్రతిపాదనలకి ఒప్పుకుంటే బావుండునని ఆశ కొట్టుమిట్టాడుతుంటే, ఆ రాత్రి సరిగ్గా నిద్రపోలేకపోయింది.

పావని వెళ్ళేసరికి ఎదురుచూస్తూ కన్పించాడు రాజీవ్.

ఆమెను చూడగానే నవ్వుతూ ఎదురొచ్చాడు.

''ఎలాగూ వచ్చాంగా.. దైవదర్శనం చేసుకొని వద్దాం'' అంది పావని. ఆమెని అనుసరించాడు రాజీవ్.

'రాజీవ నేత్రాయ రాఘవాయ నమో
సౌజన్య నిలయాయ జానకీశాయా'

అంటూ జేసుదాసు ఆలపించిన గానం కమ్మగా వీనులకు విందునందిస్తూ వుంటే, ప్రశాంతంగా ప్రదక్షిణలు పూర్తిచేసి హారతి తీసుకోవడం కోసం లైన్లో నిలబడ్డారు పావనీ-రాజీవ్‌లు.

''ఇదుగోమ్మా తీర్థప్రసాదాలందుకోండి. ఆ వచ్చే ఏటికల్లా పండంటి బిడ్డను ఎత్తుకొని రండి.. సుఖీభవ'' అని పూజారి అంటోంటే పావని చెంపలు కెంపులే అయ్యాయి. దాన్ని దాస్తూ ''ఏంటో ఒక ఆడా మగా కలిసొస్తే చాలు భార్యాభర్తలనేస్తారు వీళ్ళు'' అంది కించిత్తు కోపంగా.

''ఏంటి మీకు కోపం వచ్చిందా? అదే గనుక నిజమైతే ప్రతీ ఏడూ మా పెళ్ళిరోజున తప్పక వచ్చి కొబ్బరికాయ కొడతాను అని మొక్కేసుకున్నానే'' అన్నాడు రాజీవ్.

అతనంత సూటిగా మాట్లాడతాడని ఊహించని పావని కళ్ళు విప్పార్చి చూసింది.

''అలా కూర్చుందాం పదండి'' అంటే అతడి వెంట దారితీసింది. మంటపంలో కూర్చున్నారిద్దరూ. ఆమె కొబ్బరిచిప్ప తీసి పగలగొట్టబోతూంటే వారిస్తూ ''నే కొడతాగా.. మీకు మళ్ళీ ఏ పెంకో గుచ్చుకుంటే కష్టం'' అంటూ దాన్నందుకొని ముక్కలు చేశాడు.

''పావనీ! నామీద మీకెలాంటి అభిప్రాయం వుందో చెప్పగలరా?'' అన్నాడు. ఒక్క క్షణం పాటు కళ్ళు మూసుకొంది పావని.

''అయిపోయింది. ఈ ఏడాదిగా అతని రూపం, నడవడిక తనలో ఆ ని కల్గించినా మన సులోనే దాచుకొని మూగగా ఆరాధిస్తోంది. ఇక ఇవాళ తన కథ చెప్పగానే అతడ మళ్ళీ తన మొహం చూస్తాడో.. లేక జా మానేసి వెళ్ళిపోతాడో రవళీ. కానీ సుగులో గుద్దులాట ఎందుకు?'' అ కుంటూ తన బ్యాగ్ తెరిచి అందుల ని చిన్న డైరీలో దాచిన ఓ పేపర్ కటి గ్ని అత నికి అందించింది.

అంత పాత పేపర్‌ని అంత జాగ్రత్తగా దాచిం దెందుకబ్బా అను కుంటూ దానిని అందుకున్నాడు రాజీవ్.

''నిన్న సాయంత్రం నల్గురు ఇంజనీర్ కళాశాల వి్య ర్థులు, నాగార్జునసాగర్‌కి వెళ్ళి తిరిగి వస్తూండగా వారి జీప్ చెట్టుకు గుద్దుకొని ఇద్దరు అక్కడిక క్కడే చనిపోయారు. డోర్ తె రుచుకుని బైట పడ్డ విద్యార్థి పరిస్థితి విషమం ' వుంది'' అతడు దాన్ని చదివి ఆమె వంక ప్రశ్నా ర్థకంగా చూశాడు.

''ఆ పరిస్థితి విషమించి అబ్బాయి కూడా ఆ మరుసటిరోజే పోయా '' అంది వణుకు తున్న కంఠంతో.

''ఆ.. ఇది జరిగి చ ాకాలం అయిన ట్లుంది'' అన్నాడు రాజీవ్.


''అవును. ఇవ్వాళ్టికి ఖ )తంగా ఐదేళ్ళు'' అంది పావని.

రాజీవ్ ఆమెవంక ఆశ్చర్య ంగా చూశాడు.

''ఇంత ఖచ్చితంగా కరెక్ట్ ఎలా చెప్పగల్గుతు న్నాననా? ఎందుకంటే ఆ వి ్యర్థితో నా వివాహం నిశ్చయమైంది. అప్పటికే గ ్ర్వవాడా- ఇంజనీ ర్‌తో సంబంధం కుదిరిం . మీ అమ్మాయి అదృష్ట జాతకురాలు అని పొ గిడిన నోళ్ళే అతడా యాక్సిడెంట్‌లో పోగానే నష్ట జాతకురాలి నంటూ' ప్రచారం చేశారు.

'అసలే చదువు అంతంత మాత్రం- కట్నాలు గుమ్మరించే శక్తి లేదు. పైను ి ఈ సూటి పోటి మాటలు ఎలా' అంటూ నాన్న బాధపడు తూంటే..

''ఆ సీతమ్మవారి పేరు పెట్టొద్దూ అంటే విన్నారూ.. ఇక దాని జీ తమంతా కష్టాలమ యమే'' అంటూ మంచాన ి డి కన్నుమూసింది అమ్మ. అమ్మ లేని లోటు, నా జీవితం ఎరించిన ఆలోచన



తో నాన్నగారు పోయారు.

మా అన్నయ్య అయినా అప్పుడప్పుడు విసు క్కొన్నాడేమోగానీ, కొత్తగా వచ్చిందే అయినా మా వదిన తల్లిలా అక్కున చేర్చుకొంది నన్ను. అన్నయ్యని ఒప్పించి నన్ను కాలేజీలో చేర్పిం ఎం.బి. ఫీజులకు అవసరమైన డబ్బు తన గాజుల్ని అమ్మి సర్దింది. నేను జాబ్ హోల్డర్ నయ్యానంటే మా వదిన చలవే.

ఆడపిల్ల ఎక్కడ ఒదిగి ఉండాలో, ఎక్కడ చెలరేగి గట్టిగా మాట్లాడాలో నేర్పిన గురువు మా వదిన. నన్ను నష్టజా తకు రాలన్నవారే నేనుద్యోగస్థురాలిని కాగానే సంబంధం కలుపుకోవాలని వస్తే గుమ్మం ముందే గెంటేసింది. పగబట్టిన వాళ్ళు నా ంద రకరకాల ప్రచారాలు మొదలె ట్టారు. అవి విని బెంబేలెత్తుతున్న నాకు ధైర్యం చెప్పింది మా వదిన. అలాంటి మా వదిన డెలివరీ కష్టమై..'' ఇక చెప్పలేక ఏడవసా గింది పావని.

ఆమె కన్నీళ్ళు తుడవబోయి.. మళ్ళీ సంశ యంతో ఆగిపోయాడు రాజీవ్.

''అరెరె సారీ! మీ మనసుని కష్టపెట్టాను'' అన్నాడు రాజీవ్. కాస్సేపటికి తేరుకొంది పావని..

''మా వదినకు పుట్టిన బాబు బాధ్యతను నేనే తీసుకొన్నాను. వాడికిప్పుడు రెండేళ్ళు. అన్నయ్య

మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు. కొత్తగా వచ్చినావిడకు బాబంటే గిట్టటం లేదు. అందుకే బాబుని నా సొంత కొడుకులా పెంచుతున్నాను. కొందరు మహానుభావులు దీనికి రకరకాల కథలల్లారు. నా జాబ్ చూసి నన్ను పెళ్ళాడేందుకు ముందుకొ చ్చినా వాళ్ళు 'బాబు' బాధ్యత నాదని తెలీగానే తోకలు ముడుస్తున్నారు. దాంతో పెళ్ళి అనే ఆలోచనకి గుడ్‌బై చెప్పేసి బతుకుతున్నాను'' అంటూ పల్చగా నవ్వింది పావని.

''ఇప్పుడు చెప్పండి బాబుతోసహా నన్ను స్వీకరించగలరా?'' అంది సూటిగా.

రాజీవ్ ఆలోచనలో పడ్డాడు.

''పావనిగారూ- నేను మీ విషయం ఇంట్లో చెప్పానుగానీ బాబు విషయం తెలీదుగా చెప్పలేదు. నేను వారికి నచ్చ జెప్పి, మళ్ళీ మిమ్మల్ని కలుస్తాను'' అన్నాడు రాజీవ్.

''మళ్ళీ కలిసేది కల్ల'' అనుకుం టూనే తలా డించింది పావని.

ఇద్దరూ ఇంటిదారి పట్టారు- భారమ యిన హృదయా లతో.

★ ★ ★

ఆ మరుసటి రోజు పావని కళ్ళు రాజీవ్ కోసం వెది కాయి.

ఆరోజే కాదు- మరో వారం రోజులు గడిచినా అతని జాడ లేదు. ఏదో అర్జెంట్ పని ఉందంటూ ఎం.డి.కి ఫోన్ చేశాడని తెలిసింది.

అదే ఫోన్‌లో తనకీ ఒక మాట చెబితే ఏం పోయింది అనుకొంది ఆశగా. మళ్ళీ అంతలోనే- తనతో జీవితం పంచుకోవాలన్న కోరిక ఉంటే ఫోనయినా చేసి ఉండేవాడు. అది లేకనే మొహం తప్పించడం, మాట్లాడకపోవడం అంటూ నిరా శతో మునిగిపోవడం పావని వంతయ్యాయి. ఆమెలోని ఘర్షణంతా మౌనంగా గమనిస్తున్న

వాలి హిరణ్మయీదేవి

రమణికి ఎక్కడ్లేని బాధ కల్గింది. ప్రశాంతంగా ఉన్న నీళ్ళలో రాయేసినట్లు ఏకో తన మౌనాన తాను బ్రతుకుతున్న ఈ పిల్ల మనసుని చెదరగొట్టి వెళ్ళిపోయిన రాజీవ్ మీద కోపం ముంచుకొచ్చింది.

అందుకే ఎం.డి ద్వారా అడ్రస్ సంపాదించి అక్కడికి వెళ్ళింది. రమణిని చూస్తూనే నిర్ఘాంత పోయాడు రాజీవ్.

''ఆడపిల్ల మనసుతో ఆటలాడుకోవటం నీలాంటి సంస్కారులకు శోభనివ్వదు'' అంది సూటిగా.

''మీరలా అపార్థం చేసుకోవటంలో తప్పేం లేదు. కానీ నావైపు ఆలోచించండి. కట్నం లేకున్నా పావనిని పెళ్ళాడాలనుకున్నాను. బాబు విషయం చెప్పి మా వాళ్ళని ఒప్పించాను కూడా. ఈ వార్త పావని చెవిన వేయాలని తహతహలాడుతుండగా టెలిగ్రాం వచ్చింది, మా బావగారు పోయారని. ఉన్నపాటున కదలవలసి వచ్చింది. భర్త మరణవార్త విని షాక్‌కి గురైంది మా చెల్లి. అదిప్పుడు వట్టిమనిషి కూడా కాదు. తనెప్పటికి మామూలు మనిషవుతుందో తెలీదు. అసలే సమస్యల్లో ఉన్న పావనిని నా సమస్యల వలయంలోకి లాగడం ఇష్టం లేకపోయింది. ఇవన్నీ ఫోన్‌లోనైనా చెప్పవచ్చు. కానీ అలా చెప్పి ఆమె మనసుని నొప్పించలేక మౌనం వహించాను. నా మౌనం ఆమెకి కోపాన్ని తెప్పిస్తే నామీద ఇష్టం పోయి ఇంకెవరినయినా పెళ్ళాడుతుందని'' అన్నాడు ఆవేదనగా.

అతని మాటల ద్వారా అతను పావనిని ఎంత సిన్సియర్‌గా ప్రేమించాడో అర్థమయింది రమణికి. అలాంటి మనిషి పావనికి దూరం కావడం బాధ కలిగించసాగింది.

''ఏంటి రమణీ! రెండ్రోజులుగా ఆఫీస్‌కి రావడం లేదు. నీ హెల్త్ బాగాలేదని కంగారుపడుతూ వచ్చాను. నయం ఇంట్లోనే వున్నావ్. ఏంటి చాలా డల్‌గా కన్పిస్తున్నావ్'' అంది ఆదుర్దాగా పావని.

రమణికి క్షణం పాటూ ఏం చెప్పాలో తోచలేదు.

''ఏంటి? అలా చూస్తున్నావ్, ఏమైంది రమణీ'' ఆమె భుజం పట్టి కుదుపుతూ అడిగింది పావని.

''నీకెందుకంత బాధ- బాగానే వున్నాగా'' అంది రమణి.

''నాదగ్గరేదో దాస్తున్నావ్. చెప్పక పోతే నా మీదొట్టే'' అంది పావని

దాంతో దుఃఖం ముంచుకొచ్చింది రమణికి.

''ఎందుకే నీతో అదృష్ట- దురదృష్టాలిలా దోబూచులాడుతున్నాయి'' అంది బాధగా.

''ఏమైంది రమణీ- విషయం చెప్పు'' సస్పెన్స్ భరించలేనిదాన్లా అడిగింది పావని.

ఇక గత్యంతరం లేక, తను వెళ్ళి రాజీవ్‌ని కలిసింది. అతడెంత బాధపడుతున్నదీ చెప్పింది.

''అంత మంచిమనిషి నీతో జీవితం పంచుకోబోతున్నాడంటే అది నీ అదృష్టం. కానీ అతడికొచ్చిన ఆపద నీ దురదృష్టం. ఇన్నాళ్ళూ కష్టాల్లో మగ్గావ్. ఇప్పుడిప్పుడే నీ స్వంత సంపాదనతో స్వేచ్ఛగా బతుకుతున్నావ్. ఏదో పెళ్ళి చేసుకొని సుఖంగా ఉంటావనుకొంటూంటే మరిన్ని సమస్యలు ముట్టుముట్టేటట్లు ఉన్నాయ్. ఆ పెద్ద కష్టాలముందు ఇప్పటి నీ కష్టం చిన్నగీతవుతుందేమో- అందుకే, 'ఈ నిర్ణయం' తీసుకో అని ధైర్యంగా చెప్పలేకపోతున్నాను'' అంది రమణి.

''నాకోసం ఇంతగా ఆలోచించే నువ్వు నా ఫ్రెండవవటం నా అదృష్టం. ఈ రాత్రంతా ఆలోచించి ఏ నిర్ణయం తీసుకున్నదీ తర్వాత చెబుతాను. నాకోసారి రాజీవ్ అడ్రసయితే ఇవ్వు'' అంటూ ఆమె చెప్పిన అడ్రస్‌ని నోట్ చేసుకొంది పావని.

★ ★ ★

తలుపు చప్పుడవుతూంటే లేచి తలుపు తెరిచాడు రాజీవ్. ఎదురుగా పావని. అతడి కళ్ళలోకి ఆనందం పరిగెత్తుకురాబోయి ఆగిపోవడం పావని కంట పడనే పడింది.

''లోపలికి రావొచ్చా'' అంది పావని.

''ఆ.. రండి.. రండి'' అన్నాడు రాజీవ్.

''రమణి నాకంతా చెప్పింది'' అంది ఉపోద్ఘాతంగా.

''అయినప్పటికీ ఎలా వచ్చారు?'' ఆశ్చర్యంగా అడిగాడతను.

''నేనూ ఒక ఆడదాన్నే కాబట్టి'' అంది క్లుప్తంగా పావని.

అర్థంకానట్లు చూశాడు రాజీవ్.

''నేను కష్టాల్లో ఉన్నప్పుడు మా వదిన వెన్నుతట్టి నన్ను ప్రోత్సహించింది. ఆత్మహత్య చేసుకోబోతున్న నన్ను వారించి నాకు పునర్జన్మ ప్రసాదించింది. అంతటి పుణ్యమూర్తికి కృతజ్ఞతలు చెప్పుకునే అవకాశం మీరివ్వండి.''

''నాకేం అర్థం కావటం లేదు''

''మీ చెల్లెలి విషయంలో నేను వదినగా.. మా వదిన పాత్ర పోషించాలనుకొంటున్నాను. మా ఇంటి కోడలిగా వచ్చిన మా వదిన మా కష్టసుఖాలన్నీ తనవే అనుకొంది. నేనూ ఈ ఇంటి కోడలినైతే మీ కష్టసుఖాలు నావీ అవుతాయి. మీ చెల్లెలికిప్పుడు స్వాంతన చాలా అవసరం. ఆమెను మళ్ళీ మామూలు మనిషిని చేయటం ద్వారా మా వదిన ఆత్మకి శాంతిని చేకూర్చాలని ఉంది. ఇక ఆర్థిక సమస్యలంటారా- మనిద్దరి జీతాలతో ఈజీగా ఎదుర్కోవచ్చు. నేనింతవరకు సంపాదించిన దాంట్లో కొంత ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఉంచాను. దానిపై వచ్చే వడ్డీ బాబు పోషణకు సరిపోగా ఇంకా మిగుల్తుంది. దాన్ని కూడా వాడుకోవచ్చు- మీ తమ్ముడి చదువుకి, తదితర ఖర్చులకు.''

ఆమె ఎప్పుడు ఇవన్నీ ఆలోచించిందోగానీ తన సమస్యలన్నింటికీ చకచకా పరిష్కారాలు చూపిస్తుంటే, ఆశ్చర్యంగా ఉందతనికి.

'తరలిరాద తనే వసంతం- తన దరికిరాని వనాల కోసం' అనేది పాడుకోవటానికి బావుండే పాట మాత్రమే. వసంతం మనకోసం రాదు. వచ్చినా గ్రీష్మానికి చోటిచ్చి అంత నిర్దయగానూ వెళ్ళిపోతుంది. గ్రీష్మాన్ని కూడా అనుభవించగలగటమే నిర్మాణాత్మక స్వార్థం'' అని చదివాను. కాబట్టి ఇపుడొచ్చిన గ్రీష్మాన్ని తట్టుకొని నిలబడదాం. మళ్ళీ వసంతం రాకమానదు'' అంది పావని.

రాజీవ్‌కి ఎంతో ధైర్యం అన్పించింది. స్త్రీ భోజ్యేషు మాతే కాదు, కరణేషు మంత్రి కూడా. ఇచ్చిపుచ్చుకోడం అన్నది ఈమె ఎంత బాగా వివరించింది. తన నుండి పిడికెడు ప్రేమను ఆశిస్తూ తనకున్నదంతా ఇవ్వడానికి సిద్ధపడే, ఆమె త్యాగానికి అతడు పూర్తిగా ఆమె వశం అయిపోయాడు.

ఆమె దగ్గరికి వచ్చి ప్రేమగా చేతులు చాపాడు. ఆ చేతుల్ని ఎంతో ఆప్యాయంగా అందుకొంది పావని. జంటగా వస్తున్న వారిని, వారి ముఖాలలో కన్పించే ఆనందాన్ని చూస్తున్న రమణికి పావని నిర్ణయం చెప్పకనే తెలిసిపోయింది.

